ఇదేం కర్మ..

ఇండ్లు ఖాళీ చేయాలంటూ హుకుం జారీ చేసిన పోలీసులు, రెవెన్యూ అధికారులు

- మూసీ పరీవాహక ప్రజల ఆవేదన
- కష్టపడి ఇల్లు కట్టుకోవడమే మేము చేసిన నేరమా..
- అప్పులు చేసి ఇల్లు కొన్నవారు కొందరైతే- కట్టిన ఇల్లు కొన్నవారు మరికొందరు
- మాకెవరికి తిండి నిద్రా లేని పరిస్థితి....
- దసరా పండుగ కూడా చేసుకోనియ్యరా..!

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ధోరణితో ప్రజలు విసిగిపోయారు. ఒక వైపు హైడ్రా, మరోవైపు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో కష్ట, నష్టాలకోర్చి తమ గూడును నిర్మించుకున్న పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారు. ప్రభుత్వం ఏకపక్ష, నియంతృత్వ నిర్ణయాల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు తమ ఇల్లు వాకిలి వదిలి రోడ్డున పడాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు కన్నీటి పర్యంతమవుతున్నారు. కార్వాన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతమైన దరియాబాగ్‌లో ప్రజలు 20 ఏండ్ల క్రితం నుంచి ఇండ్లు నిర్మించుకొని తమతమ జీవితాలు గడుపుతున్నారు. ఆ ప్రాంతంలో కొందరు 60 గజాలలో మరికొందరు 200 గజాలలో కూడా బ్యాంకులతో పాటు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ప్రారంభించిన ప్రాజెక్టులో భాగంగా నగర వ్యాప్తంగా ఉన్న మూసీ పరీవాహక ప్రాంత ప్రజలను అక్కడి నుండి పంపివేసి వారి ఇండ్లను తొలగించే కార్యక్రమం ప్రారంభించింది. వారం క్రితం దరియాబాగ్‌లోని ఇండ్లకు మార్కింగ్ వేసిన రెవెన్యూ అధికారులు ఇండ్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్‌రూం పట్టాలు అందజేశారు. గురువారం దరియాబాగ్‌లో పోలీసులతో వచ్చిన రెవెన్యూ అధికారులు పట్టాలు తీసుకున్న వారు ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళిపోవాల్సిందిగా సూచించారు. ఈ విషయమై దరియాబాగ్‌లో ఇండ్లు కోల్పోతున్న వారిని నమస్తే తెలంగాణ పలకరించగా ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ.....

వారి మాటల్లోనే..... కార్వాన్, అక్టోబర్ 3

అందోళన వ్యక్తం చేస్తున్న దరియాబాగ్ మొదటి వీధి వాసులు

ఎట్ల బతకాలి

చంద్రయ్య, సిద్ధమ్మ దంపతులు

మేము ముసలివాళ్ళం. మా పరిస్థితి చూసిన మా ఇద్దరు కూతుళ్ళు కలిసి మా కోసం గత రెండు నెలల క్రితమే 60 గజాల ఈ ఇంటిని అప్పు చేసి కొన్నారు. అప్పు అయిన సరే మెల్లిగా తీర్చుకోవచ్చని మా తల్లి దండ్రులు సొంత ఇంటిలో ముసలి ప్రాయంలో ఇబ్బంది లేకుండా ఉంటారని ఆశించి ఇల్లు కొంటే మా ఆశ అడియాసే అయ్యింది. ఈ వయసులో మేము ఎక్కడికి వెళ్లాలి, ఎలా బతకాలి.

ఈ డబుల్ బెడ్ రూంలు మాకెందుకు

పూజా, స్థానికురాలు

కార్వాన్ దరియాబాగ్‌లో 12 ఏండ్ల క్రితం 80 గజాల్లో ఇల్లు నిర్మించుకున్నాం. నా భర్త 8 ఏండ్లు సౌదీలో ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఈ ప్రాంతంలో స్థలం కొని రెండంతస్తుల భవనం కట్టుకున్నాము. ఇప్పుడు మా ఇల్లు లాక్కొని డబుల్ బెడ్‌రూం ఇస్తాము వెళ్ళిపోండి అని అంటే మేము ఎంతో ఆశపడి కట్టుకున్న ఇల్లును ఎలా వదులుకోవాలి. ఈ డబుల్ బెడ్‌రూంలు మాకెందుకు, మా ఇల్లు మాకివ్వండి.

నా భర్త చనిపోయాడు..నా బతుకెట్ల

నా భర్త చనిపోయాడు. నేను నా ముగ్గురు కొడుకులు, కోడళ్ళతో కలిసి 60 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నాము. ఇప్పుడు అధికారులు మా ఇంటికి మార్కింగ్ వేసి మాకు డబుల్ బెరూం ఇస్తామని చెప్పి మా ఇల్లు ఖాళీ చేయాలంటున్నారు.. ఎలా బతుకుతాము. మాది చిన్న ఇల్లైనా సరే సంతోషంగా జీవిస్తున్న మా బతుకుల పై నిప్పులు చల్లుతారా. ఏమిటి మాకీ కర్మ అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. – కె. మహేశ్వరి

రూ. 30 లక్షలతో కొన్నాం

రాణి, దుర్గా అక్కా చెల్లెళ్ళు...

మా నాన్న చనిపోయాడు, మా అమ్మ లలిత కష్టపడి మా పెండ్లిండ్లు చేసి అద్దె ఇంట్లో మా తమ్ముడు అరుణ్‌తో కలిసి ఉంటుండేది. అయితే మా అమ్మకు సొంత ఇల్లు కావాలనే ఆశతో మేమిద్దరం అక్కా చెల్లెళ్ళం కలిసి మా భర్తల సహకారంతో ప్రైవేటు వ్యక్తుల వద్ద లక్షలు అప్పు చేసి ఏడాది క్రితం 70 గజాల ఈ ఇంటికి 30 లక్షలకు ఇల్లు కొన్నాము. ఇప్పుడు ప్రభుత్వం మా ఇంటికి రెడ్ మార్క్ వేసి వెళ్ళిపోవాలని చెప్పడం ఎంతవరకు న్యాయమో ప్రభుత్వమే ఆలోచించాలి.

మంత్రి కొండా సురేఖ.. ఇవేం మాటలు

అంబర్‌పేట, అక్టోబర్ 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సినీనటి సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా నేతలు తీవ్రంగా ఖండించారు.

రాజకీయాలకు కలంకం

కవితారావు, బాగ్‌అంబర్‌పేట

మహిళలు రాజకీయాలకు వన్నె తెస్తారు. మంత్రి సురేఖ మాత్రం కలంకం తెచ్చింది. నాగ చైతన్య–సమంత విడాకులకు కేటీఆర్ అని అంటుంది. ఏదో ఈ మంత్రి వెళ్లి చూసినట్లు మాట్లాడుతుంది. కేటీఆర్ డ్రగ్స్ తీసుకున్నట్లు దగ్గరుండి చూసినట్లు అంటుంది. ఆమె కూడా మరీ డ్రగ్స్ తీసుకుందా? సురేఖ నీ కంటే ఎక్కువ మాటలు మేము మాట్లాడొచ్చు. అడ్డమైన నిందలు వేయొచ్చు. కానీ మేము నీలా నోరు జారం.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి

పద్మజా ముదిరాజ్, అయ్యప్పటెంపుల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు అర్థరహితం. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడడం సరి కాదు. తెలంగాణ ఉద్యమ సమయంలో కొండా సురేఖ మాట్లాడిన బూతు మాటలను తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి బాధ్యతారహితంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న మహిళల పట్ల ఒక మహిళగా అనుచిత వ్యాఖ్యలు చేయడం కూడా తగదు. బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

రాజకీయాల్లోకి లాగడం తగదు

'వందే భారత్' దర్శక నిర్మాత ఖండన

ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున పై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను వందే భారత్ సేవ్ ఇండియా చిత్ర దర్శక నిర్మాత కళారత్న మల్లం రమేష్ తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో వివాదాలు, విభేదాలు ఉండొచ్చు. అయినంత మాత్రాన ఏ సంబంధం లేని అక్కినేని నాగార్జున కుటుంభాన్ని వివాదాల్లోకి లాగడం, ఆరోపణలు చేయడం సహేతుకం కాదన్నారు. మంత్రి సురేఖ తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రకటించారు. అయితే అందులో స్పష్టత లేదని మల్ల రమేష్ పేర్కొన్నారు.

రామాయణ్ మేళా ఉత్సవాల నిర్వాహణకు చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ కన్వీనర్ గోవిందరాథి

అబిడ్స్, అక్టోబర్ 3: రామాయణ్ మేళా కార్యక్రమంలో భాగంగా చీఫ్ కన్వీనర్ గోవిందరాథి ఆధ్వర్యంలో రామాయణ్ ఘట స్థాపన, కవి సమ్మేళనం కార్యక్రమ సన్నాహక సమావేశం గురువారం జరిగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని రామాయణ్ ఘట స్థాపన శంకర్‌జీ మెమోరియల్ స్కూల్‌లో నిర్వహించడం జరుగుతుందని గోవిండ్‌రాథి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్మత్ భాయి పటేల్, మహేష్ బ్యాంకు డైరెక్టర్ బ్రిజ్ గోపాల్ ఆసావాలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో రూబీ మిశ్రా, గిరాధారి లాల్ డాగా, సుమిత్ రాథి, మనోజ్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

–కాచిగూడ కార్పొరేటర్

కాచిగూడ,అక్టోబర్ 3: డివిజన్‌లోని పలు బస్తీ, కాలనీల్లో తాగు నీటి సమస్యకు చర్యలు తీసుకుంటున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్ తదితర బస్తీలలో కొంతకాలంగా చేతిపంపు పని చేయడంలేదు. గురువారం జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ భావన సహకారంతో చేతిపంపునకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా లోప్రెషర్ ప్రాంతాలను గుర్తించి బస్తీ, కాలనీల్లో నూతన చేతి పంపులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్, అజయ్, ఓంప్రకాశ్,భీంరాజ్, రవియాదవ్, సూరి, పాల్గొన్నారు.

27న మాల మహానాడు సమావేశం

రవీంద్రభారతి,అక్టోబర్3 : ఈ నెల 27న హైదరాబాద్ అంబేద్కర్ భవన్‌లో జరిగే మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డా..వీఎల్‌రాజు పిలుపునిచ్చారు. నేడు సంస్థ కేంద్ర కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశంలో తీర్మానం చేశారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ,క్రీమిలేయర్ , ఉపప్రణాళిక నిధులు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు , భూ పంపిణీ అంశాలపై లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో పటిష్టమైన నిర్మాణంతో పాటు మాల భవన్ సాధన, ఎస్సీ,ఎస్టీ చట్టం అమలు ,ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, దళితులపై దాడులు, హైడ్రా ఆధ్వర్యంలో దళితుల ఇండ్లు కూల్చివేతలు, దళిత బంధు అమలుపైన పెద్ద ఎత్తున చర్చించడం జరుగుతుందని చెప్పారు.33 జిల్లాల నుంచి కమిటీ కార్యవర్గ సభ్యులంతా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

నానల్‌నగర్‌లో ప్రజల అభివృద్ధికి కృషి

మెహిదీపట్నం: ప్రజల అభివృద్ధికి కార్పొరేటర్లు కృషి చేయాలని హైద్రాబాద్ ఎంపీ.ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ ఖాదర్‌బాగ్ ప్రాంత ప్రజలు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి బస్తీల సమస్యలను విన్నవించారు. దీనికి స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ,కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌కు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

స్వచ్ఛభారత్‌తో మారునున్న రూపు రేఖలు

కాచిగూడ,అక్టోబర్ 3: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్‌తో దేశంలో నగర రూపు రేఖలు మారనున్నాయని హైదరాబాద్ డివిజన్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ కె.భాగ్యం అన్నారు. అక్టోబర్ 1 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వాడా ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండోరోజు గురువారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లోని రైలు బోగిలు, కార్యాలయాలు, ఆసుపత్రులు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను సిబ్బంది శుభ్రం చేశారు.

కాచిగూడ రైల్వేస్టేషన్‌లో శుభ్రం చేస్తున్న దృశ్యం

నేడు హైకోర్టులో రక్తదాన శిబిరం

డాక్టర్ రాఖేష్ సహాయ్, ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 3. నిర్మాణ్ సంస్థ, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథార్టీల సంయుక్తాధ్వర్యంలో ఈ నెల 4న హైకోర్టులో మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాఖేష్ సహాయ్ పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం దవాఖానాలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు చీఫ్ న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ముఖ్య అతిథిగా పాల్గొని రక్త,వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

155మంది కళాకారులతో కళాప్రదర్శనలు

ఆర్.కె. కళాఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 155వ జయంతి, అంతర్జాతీయ సంగీత దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో సంగీత నాట్య వాయిద్య కళాకారుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని 155మంది కళాకారులతో కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, ఆంధ్రనాట్యం, సంగీత, వాయిద్య సమ్మేళనాంశాలను ప్రదర్శించి సౌత్ ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేశారు. అనంతరం ప్రముఖ సంఘ సేవకులు చిల్లా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మా ఆర్టిస్ ఘర్షణ శ్రీనివాస్ పాల్గొని కళాకారులకు సర్టిఫికెట్లను అందజేశారు. – తెలుగు యూనివర్సిటీ

న్యాయవాది ఖలీమ్‌పై పోలీసుల దాడి

–నిరసనగా నాంపల్లి కోర్టులో విధుల బహిష్కరణ: డీజీపీకి ఫిర్యాదు

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : తన కక్షిదారుడి తరపున కేసును వాదించిన న్యాయవాదిపై మాదన్నపేట్ పోలీసులు దాడి చేశారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం హైకోర్టు నుంచి ఉత్తర్వులు పొందారు. వీరి తరపున న్యాయవాది ఖలీల్ వాదించారు. అయితే.. బాధితులకు కేటాయించిన ఫ్లాటును స్థానిక నాయకులు కబ్జా చేసేందుకు యత్నించగా.. వారిని అడ్డుకోకుండా.. వారి తరపున వాధించిన న్యాయవాదిపైనే పోలీసులు దాడిచేశారు. ఈ ఘటనలో గాయపడిన న్యాయవాదిని ఆసుపత్రికి తరలించారు. దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి కోర్టులో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. న్యాయవాదిని వీధి రౌడీలా తిట్టుకుంటూ, కొట్టుకుంటూ తీసుకెళ్లిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసుల దాడిని ఖండిస్తూ న్యాయవాదులు నినాదాలు చేశారు. పోలీసులపై తక్షణం చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన పోలీసులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కోశాధికారి లడ్డా, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

6న ఉచిత విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

కాచిగూడ,అక్టోబర్ 3: యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి పిలుపునిచ్చారు. గురువారం విశ్వకర్మ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ,ఏపీ రాష్ట్రాల్లోని విశ్వబ్రాహ్మణుల యువతి, యువకుల కోసం ఈ నెల 6న వరంగల్‌లోని వీరభద్రస్వామి దేవాలయంలో ఉదయం 10.30 నుంచి 4:30 వరకు, 13న సూర్యాపేటలోని కిరణా మర్చంట్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఉదయం 10: 30 నుంచి 4:30 వరకు,20న హైదరాబాద్‌లోని పిన్నాకిల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓటల్ మేనేజ్‌మెంట్‌లో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 7:30 వరకు, 27న తిరుపతిలోని ప్రభుత్వ యూత్ హాస్టల్‌లో ఉదయం 10:30 నుంచి 4:30 వరకు వివాహ పరిచయ వేదికలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 9848199744, 9491888 266లో సంప్రదించవ్పని రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అంబర్‌పేట డివిజన్ బాపునగర్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులకు సూచించారు.– గోల్నాక

అన్నదానంలో పాల్గొన్న మాజీ ఫ్లోర్‌లీడర్ చిడ్డి రాంబాబు, అసోసియేషన్ సభ్యులు –కాచిగూడ

ఆపత్కాలంలో ఆర్థిక చేయూత

20 మందికి రూ.6లక్షల 22 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గోల్నాక, అక్టోబర్ 3: పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తున్నదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.6 లక్షల 22 వేల చెక్కులనుఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తమ కార్యాలయం సిబ్బంది సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

రైతులపై బీజేపీ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం

గౌరి సతీష్, టీపీసీసీ అధికార ప్రతినిధి

అబిడ్స్, అక్టోబర్ 3: కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు తీసుకుని నేడు రైతులపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని టీ.పీసీసీ అధికార ప్రతినిధి ఆరోపించారు. నాంపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం గురించి బీజేపీ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర అందించే విషయాన్ని పట్టించుకోలేదన్నారు. బీజేపీ రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడాన్ని ప్రజలు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతుల కోసం కోట్ల రూపాయల రుణమాఫీని చేసిందన్నారు.

బాలాత్రిపుర సుందరిగా మహంకాళి అమ్మవారు

బాలాత్రిపుర సుందరిగా మహంకాళి అమ్మవారు

అంబర్‌పేట, అక్టోబర్ 3: అంబర్‌పేట మహంకాళి అమ్మవారు బుధవారం బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, గణపతిపూజ, కలశస్థాపన, సప్తశతి పారాయణం, ఆలయంలో దుర్గాహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో నవరాత్రి కంకణధారణ గావించారు. పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన సేవా సమితి ప్రధాన సలహాదారుడు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి సీహెచ్ సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు గావించారు. బతుకమ్మ కుంట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని కూడా బాలాత్రిపుర సందరిదేవిగా అలంకరించారు.

బాలా త్రిపుర సుందరిదేవిగా జైస్వాల్ గార్డెన్ మైసమ్మ

దుర్గా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రుల ఉత్సవాల్లో తొలి రోజు హోమం,కుంకుమార్చన నిర్వహించారు.

అబిడ్స్: దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకుని కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.

దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో యజ్ఞంలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధి ఠాకూర్ యోగిరాజ్ సింగ్

జైస్వాల్ గార్డెన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ ఆలయంలో..

ఎలహంక రైల్లో దొంగతనం

కాచిగూడ,అక్టోబర్ 3: ఎలహంక రైల్లో ప్రయాణికుడి 2 ల్యాబ్‌ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం అనంతపూర్ ప్రాంతానికి చెందిన మహబూబ్ పాషా కుమారుడు షకీల్ అహ్మద్(35) యాక్సిస్ బ్యాంక్‌లో మేనేజర్.ఎలహంక రైల్లో కాచిగూడకు వచ్చాడు. బ్యాగు చూసుకునేసరికి ఖరీదైన 2 ల్యాబ్‌ట్యాప్ దొంగిలించారు.గురువారం రాత్రి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపారు.

గోల్కొండకోటలో హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ..



మహంకాళి అమ్మవారికి 5.5 తులాల బంగారు జడను సమర్పించిన మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

లంగర్‌హౌస్‌లో బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు బోగి బాల్‌రాజ్,ప్రధాన కార్యదర్శి గౌతమ్ అనిల్ తదితరులు

మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌పీఎఫ్‌ఏయూ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మధుకర్, సీఎఫ్‌ఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధర్,ఎస్‌పీఏ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్

ఆగాపురా గౌతమ్ మోడల్ స్కూల్‌లో..

టీ.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సెట్విన్ మాజీ డైరెక్టర్ ఎస్ ధన్‌రాజ్, మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ టి సతీష్‌లు

IN THE COURT OF PRL. JUNIOR CIVIL JUDGE AT : JEDCHERLA
IA No: 594 of 2024
in
OS No: 380 of 2021

Between:
Jajimoggala Ramesh ...Petitioner, Plaintiff
AND
Jajimoggala Yadaiah & Others
...Respondants, Defendants

NOTICE

To
1) Kaukuntla Sadana, D/o. Ram Reddy, 28 (D8).
2) Kaukuntla Srujana, D/o. Ram Reddy, 27 (D9).
Both R/o. 18-1-594, Reddy Basthi, Kandikalgate, Hyderabad, Telangana State.

Please take notice that the above Petitioner / Plaintiff has filed above suit for Partition & Separate Possision of Land bearing No: 296, Ex: 9-02 guntas, situated at Peddarevally Village, Balanagar Mandal, Mahabubnagar Dist., before Junior Civil Judge, Jedcherla in that case you both shown as Defendants No: 8 & 9. The Honourable Court posted the above suit for your appearance on 16-10-2024 and the Respondants / Defendants above named is hearby called upon to appear before the above said Honourable Court in person or through counsel by 10.30 A.M. on 16-10-2024. Otherwise the case will be dicided exparte. This is for your information.

// By Order of the Court //
Sd/- M.CHANDRA SHEKAR REDD